# దివ్యజ్ఞాన సమాజము

స్థాపన : 17, నవంబర్ 1875

అధ్యాత్మిక జ్ఞానము దేశ, కాలాలకు అతీతమైనది. సత్యము ఎప్పుడైనను ఒకటే. అది మారదు. విజ్ఞానము సత్యాన్ని బయట ప్రపంచపు దృష్టితో అన్వేషిస్తే, యోగి లేదా సాధకుడు అదే సత్యాన్ని అంతర్గతంగా అన్వేషణ చేస్తాడు. గురి ఒకటే; మార్గాలు వేరు. ఈ రెండు మార్గాలు ఒకదానితో ఒకటి కలిసి ప్రయాణం చేస్తాయి. దీన్ని అర్థం లోతుగా చేసుకుంటే అధ్యాత్మికత; విజ్ఞానానికి విరోధము, బేధ భావము ఉండదు. ప్రస్తుతము ఎంతో మంది విజ్ఞానవేత్తలు అధ్యాత్మికత వైపు మొగ్గు చూపెడుతున్నారు. అలాగే ఎంతోమంది సాధకులు తమకు తెలిసిన విషయాన్ని వైజ్ఞానికంగా తెలియచేస్తున్నారు. ఈ విశ్వంలో మానవులు సుఖ, శాంతులతో జీవించాలంటే శాస్త్ర జ్ఞానమొకటుంటే చాలదు. ఆధ్యాత్మికత కూడ అవసరమే. విజ్ఞానశాస్త్రము ఇంత అభివృద్ధి చెందినా యుద్ధాలు తప్పటం లేదు. ఆకలి, దరిద్రము, వర్ణ ద్వేషము, హింస ఇవన్నీ అలాగే వున్నాయి. మానవుడు అనేక విషయాలలో ఇంకా జంతువులాగే ప్రవర్తిస్తున్నాడు. జంతువు నుండి పరిణామము చెందిన మన మెదడు యొక్క రచనను మనమే మార్పు చేసుకోవాలి. మానవత విలువలను పెంచుకొని మనము నిజమైన మనిషిగా బ్రతకాలంటే మనము మొదట ఆచరించి సామాన్య మానవునికి మార్గదర్శి కావాలి. మనుషులలో ద్వేషము తొలగిపోవాలి. అదే కాకుండా ప్రేమ, దయ, కరుణ అలవాటు చేసుకోవాలి. విశ్వమానవ సౌభ్రాతృత్వము జీవితము యొక్క మూల

Scanned by CamScanner

తత్త్వము కావాలి. నేను, మరియు సమస్త జీవకోటి అంతా ఒకటే అని అనుభవ పూర్వకముగా తెలుసుకోవాలి. ఈ అనుభవాలతో మనల్ని మనం తెలుసుకునే ప్రయత్నంచేయాలి. అప్పుడు మనశ్శక్తి (Intelligence) మరియు బుద్ధిశక్తి (Intution) వృద్ధి అవుతుంది. సమస్త విశ్వముతో ఏకీభావన సాధ్యమవుతుంది. దీని కంతటికి స్వేచ్ఛ చాల అవసరము.

అలాంటి స్వేచ్ఛాయుతమైన ఆలోచనలు, తీవ్రమైన జిజ్ఞాస, మొదలైన ఉద్దేశ్యాలతో 1875 నవంబర్ 17న న్యూయార్క్‌లో మేడం హెచ్.పి. బ్లావట్క్సీ మరియు కల్నల్ హెచ్.ఎస్. ఆల్కాట్ ఈ దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు.

దీన్ని గురించి ఇంకా తెలునుకోదలచినవారు వీరిని సంప్రదించగలరు. లేదా దగ్గరలో వున్న దివ్యజ్ఞాన సమాజాన్ని సందర్శించగలరు.

**జె. ఆదినారాయణమూర్తి**
ఇ.నెం. 45-514, ప్రశాంత్‌నగర్,
మౌలాలి రైల్వే క్వార్టర్స్ వెనుక,
హైదరాబాద్-500 040.
ఫోన్ : 040-27050481
సెల్ : 9963111793

**ఎం.ఎస్. రఘునాథ్**
ఇ.నెం. 22-16/1, స్ట్రీట్ నెం. 1,
ఆర్.కె. నగర్, మల్కాజ్‌గిరి,
హైదరాబాద్-500 047.
ఫోన్ : 040-27050481,
సెల్ : 99491 75910

N C Krishna
9866355661

పరిణామమనే పాఠశాలలో ఉన్నత తరగతులకు (ఉన్నత స్థాయికి) ఎదుగుటయే మానవ లక్ష్యం. ప్రతి తరగతిలోను ఉత్తీర్ణత చెంది పై తరగతులకు పోయే విధానము వలె మానవుడు తన భౌతిక జీవితాలను (తరగతులు) సద్వినియోగం చేసుకుంటూ తన లక్ష్యాన్ని సాధించాలి.

ప్రతి ఒక్కరి వెనుక సుదీర్ఘమయిన ఎన్నో భౌతిక జీవితాలున్నాయి. ప్రస్తుత జీవితం ఈ పాఠశాలలో మనము ఒక పాఠాన్ని నేర్చుకునేందుకు వచ్చాము. పూర్తిగా నేర్చుకుంటే, పై తరగతికి వెళ్ళి పెద్ద పాఠాలు నేర్చుకోవచ్చు. సగంకాని, అసలు ఏమాత్రం నేర్చుకోకుంటే మళ్ళీ అదే తరగతిలో చదవాల్సి వస్తుంది. ఉత్తమ విద్యార్థి అయితే త్వరగా నేర్చుకుంటాడు. పాఠశాల నియమాలపై అతడికి మేధావంతమైన, సంపూర్ణ అవగాహన వచ్చినట్లైతే, తన నడవడికను దానికను'గుణంగా' మలచుకుంటాడు. తన తరగతి పరీక్షలో ఉత్తీర్ణుడై పైకి వెళ్ళేందుకు అర్హత సంపాదిస్తాడు. అలాకాని పక్షంలో, అర్హత సంపాదించే వరకు అదే తరగతిలో (అదే స్థాయిలో) పాఠాలను (జ్ఞానాన్ని) నేర్చుకుంటూ వుంటాడు. "పునరపి జననం, పునరపి మరణం".

ఏ ధర్మాలకనుగుణంగా ఈ పాఠశాల జీవితం అనుష్ఠించాలో దివ్యజ్ఞానం వివరిస్తుంది. అందులో పరిణామధర్మం ఒకటి. ప్రతి మానవుడు పరిపూర్ణుడు కావాలి. ఈ పరిణామ చక్రాన్ని నడిపిస్తున్న మహాధర్మం కార్యకారణ సిద్ధాంతం కారణం లేనిదే ఏ కార్యము జరుగదు. ప్రతి కార్యము

Scanned by CamScanner

తన ఫలాన్ని యిచ్చి తీరుతుంది. ఇవన్నీ తెలుసుకోకుండా, దైనందిన జీవితంలో అనాలోచితంగ పనులు (కర్మలు) చేసుకుంటూ పోతున్నాము.

ఈ సత్యాన్ని గ్రహించి జీవితాన్ని భగవత్ప్రణాళిక అనుసారము జీవిస్తూ గమ్యాన్ని చేరుకోవాలి.

వివరాలకు దగ్గరలోని దివ్యజ్ఞాన సమాజమును సంప్రదించండి.

ఇంకా ఈ దిగువ వారిని సంప్రదించవచ్చు.

N.C. Krishna 9866355661


**జె. ఆదినారాయణ మూర్తి**

ఇ.నెం. 45-514, ప్రశాంత్ నగర్,

మౌలాలి రైల్వే క్వార్టర్స్ వెనుక,

హైదరాబాద్ - 500 040.

ఫోన్ : 040 - 27050481, సెల్ : 9963111793


**ఈ సంస్థయొక్క ప్రధాన లక్ష్యములు మూడు**

1. జాతి, మత, లింగ, వర్ణ వివక్షతలేని విశ్వమానవ సౌభ్రాతృత్వ అణుకేంద్ర నిర్మాణము.

2. సర్వమత, తత్త్వదర్శన, విజ్ఞాన శాస్త్రముల పోల్చు పఠనమును ప్రోత్సహించుట

3. అవ్యక్తములగు ప్రకృతి ధర్మములను, అంతర్గతములగు మానవ శక్తులను పరిశోధించుట.

Scanned by CamScanner